పాపన్న గౌడ్ ఆశయాలు సాధిద్దాం


నాగర్‌కర్నూల్‌లో పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్: ఆధిపత్య కులాల ఆధిపత్యాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించిన బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ ఆశయాలు సాధిద్దామని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సర్వాయి పాపన్న 315 వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో పాపన్నగౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పాపన్నగౌడ్ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి హబీబ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ నారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సురేంద్ర, జక్కరాజు, నిజాం, నాయకులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి

నాగర్‌కర్నూల్ రూరల్: జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న గౌడ్ పేరు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పాపన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోల్కొండ కోటను హస్తగతం చేసుకొని పాలన కొనసాగించిన తొలి తెలుగు బహుజన చక్రవర్తిగా పాపన్న పేరొందరని కొనియాడారు. నాయకులు పాల్గొన్నారు.

ఘన నివాళి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో కౌండిన్య దళం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మబలిదాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కౌండిన్య అధ్యక్షుడు ఉదయ్ కుమార్‌గౌడు, ప్రధాన కార్యదర్శి భరత్‌గౌడ్, రవీందర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, సాయిగౌడ్, సత్యంగౌడ్, సురేందర్‌గౌడ్, ధర్మేందర్‌గౌడ్, శివగౌడ్ పాల్గొన్నారు.

సర్దార్ పాపన్నగౌడ్ వర్ధంతి

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం నాయకులు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, సంఘం మండల అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్, గౌడ నాయకులు చంద్రమౌళిగౌడ్, మురళీగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్, సందీప్‌గౌడ్, రఘుపతిగౌడ్, రంజిత్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం

వెల్దండ: మండలంలోని కుప్పగండ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీటీసీ బాలకిష్టయ్యగౌడు, నాయకులు నారయ్య, దశరథం, శ్రీను, నరసింహ, చంటి, జగన్‌గౌడు, ఎలిశెట్టి, మల్లప్ప, జంగయ్య తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



పెద్దకొత్తపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ముగ్గురికి మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్యలు లబ్ధిదారులు నీలమ్మ, శివకుమార్, శివశంకర్‌లకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఉషన్న, అశోక్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మయ్య, బాలస్వామి, పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ

ఉప్పునుంతల: మండలంలోని లక్ష్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం క్లాస్‌మేట్ క్లబ్ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. మొత్తం 51 మంది విద్యార్థులకు బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు పి ప్రసాద్, హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయురాలు మహేశ్వరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత

నాగర్‌కర్నూల్ క్రైం: బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన సయ్యద్ ఫసియోద్దీన్‌కు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు బుధవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఫసియుద్దీన్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం, అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు. న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభను విజయవంతం చేద్దాం

తెలకపల్లి: భీమ్ దీక్షా ముగింపు సభను విజయవంతం చేద్దామని స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూచౌరస్తాలో భీమ్ దీక్షా ముగింపు సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. గత నెల 15 నుంచి జ్ఞానమే శరణ్యం అనే నినాదంతో ప్రారంభమైన భీమ్ దీక్ష ఈనెల 13న తలకొండపల్లి మండల కేంద్రంలో భారీ బహిరంగసభతో భీమ్ దీక్ష ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో సంపత్‌కుమార్, శివ, సురేష్, అశన్న, భాస్కర్, లక్ష్మన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

బాధితురాలికి న్యాయం చేయాలని వినతి

కల్వకుర్తిరూరల్/చారకొండ: ఊర్కొండపేటలో అత్యాచారానికి గురైన మహిళకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఏఓకు వినతిపత్రం అందజేశారు. బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు పిల్లల చదువులను ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితురాలకి రూ.20 లక్షల ఇవ్వాలని పాలమూరు అధ్యయన వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో పరశురాములు, బాల్‌రెడ్డి, కిశోర్, చంద్రయ్య, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేయాలి

కొల్లాపూర్: ఊర్కొండపేట అత్యాచార ఘటనపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టాలని సీపీఎం, బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాది, ప్రజా వికాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కలమంద శేఖర్, నాయకులు పుట్టపాగ నాగరాజు, కోళ్ల రాజులు ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నాయకులు తారాసింగ్, బాలపీరు, సలీం, సేవ్యా, బాలునాయక్, చంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



నీటి ఎద్దడి లేకుండా చూస్తాం



అచ్చంపేట రూరల్: వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సన్న బియ్యం పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రాజీవ్ యువ వికాసంపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ


చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లిలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు


వెల్దండలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కార్తీక్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు

వెల్దండ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించాలని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రేషన్‌దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల్లో డీలర్లు సన్నబియ్యంకు బదులు దొడ్డుబియ్యంను పంపిణీ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని 37 షాపులకు ప్రభుత్వం సన్నబియ్యంను సరఫరా చేసిందన్నారు. ప్రతి గ్రామంలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యంను ఇందిరమ్మ కమిటీల సహకారంతో పంపిణీ ప్రారంభించాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగిల్‌విండో డైరెక్టర్లు వెంకటయ్యగౌడు, సంజీవ్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు పర్వత్‌రెడ్డి, ఎర్రశ్రీను ముదిరాజ్, నారాయణ, పుల్లయ్య, హమీద్, రషీద్, కృపానందం, రేషన్ డీలర్లు, తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కల్వకుర్తిరూరల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాండ్రాలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని మార్చాల, జిల్లెల్ల, యంగంపల్లి, పంజుగూల, ఎల్లికట్ట గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు.

సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ: లబ్ధిదారులు సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని శేరి అప్పారెడ్డిపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. చల్లా రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖదీర్, నాయకులు, తదితరులు ఉన్నారు.

నేడు సన్నబియ్యం పంపిణీ

పెద్దకొత్తపల్లి: కల్వకోల్, గంట్రావ్‌పల్లి, చెన్నపురావ్‌పల్లి, నారాయణపల్లి గ్రామాల్లో గురువారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తారని తహసీల్దార్ మోహన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన


చారకొండలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శంషోద్దీన్

వెల్దండ/చారకొండ/ఉప్పునుంతల/: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్దండ సీఐ గిరికుమార్‌కల్కోట అన్నారు. బుధవారం సైబర్ నేరాలపై వెల్దండ, చారకొండ, ఉప్పునుంతల మండల కేంద్రాల్లో పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఉప్పునుంతలలో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, చారకొండలో ఎస్‌ఐ శంషోద్దీన్‌లు మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పొద్దన్నారు. సులువుగా డబ్బును సంపాదన ఆశచూపే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో వెల్దండ ఎస్‌ఐ కురుమూర్తి, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం జెండావిష్కరణ


అచ్చంపేటలో సీపీఎం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


కొల్లాపూర్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న సీపీఎం నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: తమిళనాడు రాష్ట్రం మధురైలో ఏప్రిల్ 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్న సీపీఎం అఖిల భారత మహాసభల ప్రారంభ సూచకంగా బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేటలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట, కల్వకుర్తి పట్టణంలోని సీపీఎం కార్యాలయం ఎదుట, ఉప్పునుంతల మండలంలోని కాంసానిపల్లి, కోడేరు, బల్మూరు మండల కేంద్రంతో పాటు నర్సాయపల్లి, కొండనాగులలో జెండాను ఆవిష్కంచి వక్తలు మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో బల్మూరు, ఉప్పునుంతల మండల కార్యదర్శులు శంకర్‌నాయక్, చింతల నాగరాజు,సైదులు, శివకుమార్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, పరశురాములు పాల్గొన్నారు.

ప్రారంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాలు



తిమ్మాజిపేట: మండలంలోని ఆవంచలో వేంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బుధవారం విశ్వక్సేన ఆరాధన, పుణ్యహవాచనము, అంకురార్పణ, మూలమంత్ర హోమం తదితర పూజలు చేశారు.

నేడు కల్యాణోత్సవం

మహాలక్ష్మి, గోదాసమేత అమ్మవార్లతో వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

జింకపై కుక్కల దాడి



బిజినేపల్లి: మండలంలోని వట్టెంశివారు ఇందేషమ్మ గుట్ట పరిసర ప్రాంతం నుంచి గ్రామంలోకి వచ్చిన జింకపై మంగళవారం రాత్రి కుక్కలు దాడి చేశాయి. బుధవారం ఉదయం గుర్తించిన గ్రామ యువకులు గాయపడిన జింకను కాపాడి బిజినేపల్లి ఎస్‌ఐ శ్రీనివాసులుకు సమాచారం అందించారు. పోలీసులు జింకను స్వాధీనం చేసుకుని ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవరాజ్‌కు అప్పగించారు. జింకకు వైద్యం చేసి అనంతరం అడవిలో వదిలిపెట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

తాడూరు: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఈఓ రమేష్‌కుమార్ హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతోగాను అలరించాయి. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ బాలికలు బాగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.



బస్సు కిందపడి మహిళకు గాయాలు

బల్మూర్: డ్రైవర్ అజాగ్రత్త కారణంగా బస్సు నుంచి దిగుతున్న మహిళ టైరు కింద పడటంతో తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని జినుకుంట స్టేజి వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జినుకుంట గ్రామానికి చెందిన బాలమ్మ ఆర్టీసీ అద్దె బస్సులో రాకొండ నుంచి జినుకుంట స్టేజీ వరకు ప్రయాణిస్తోంది. జినుకుంట స్టేజీ వద్ద దిగుతుండగా ఆమెను గమనించకుండా డ్రైవర్ బస్సును ముందుకు కదిలించాడు. దీంతో ఆమె ఎడమ కాలుపై టైర్ వెళ్లడంతో కాలు విరిగింది. బాధితురాలి కుమారుడు సైదులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డ్రైవర్ రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



ఉప్పునుంతల: మండలంలోని కొరటికల్‌లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సమితి, అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ పరశునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల కిందట సంబంధిత పంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీఓకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం మండల బాధ్యులు చింతల నాగరాజు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు బాలరాజు, ఎల్లయ్య, కేవీపీఎస్ నాయకులు ప్రశాంత్, శ్రీశైలం, ఆనంద్, అనిల్, లక్ష్మయ్య, సైదులు, సాయిబాబు, దాసు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల

తాడూరు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ విడుదల చేశారు. బుధవారం మండలంలోని భలాన్‌పల్లిలో తెలంగాణ బిల్డింగ్ నిర్మాణ కార్మిక సంస్థ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. నిర్మాణ రంగంలో పని చేసే కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, వెంకటస్వామి, కొండన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌సీయూ భూముల వేలంపై నిరసనలు


కొల్లాపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్/కొల్లాపూర్/పెంట్లవెల్లి: హెచ్‌సీయూ భూముల వేలంపై, విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ బుధవారం సీపీఎం, బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. నాగర్‌కర్నూల్ బస్టాండ్ చౌరస్తాలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, పెంట్లవెల్లిలో పాత బస్టాండ్‌లో, కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ పీజీ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి బి.దాసు, బీఆర్‌ఎస్‌వీ జిల్లా నాయకులు దార శేఖర్, ఎస్‌ఎస్‌యూ జిల్లా నాయకులు చింటు ఆధ్వర్యంలో, అదేవిధంగా కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం నాయకులు నిరసనలు తెలిపారు. భూముల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య గుంపల్లి అశోక్, సీపీఎం కొల్లాపూర్ మండల కార్యదర్శి శివవర్మ, జిల్లా నాయకులు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. శ్రీరామ్ ఫైనాన్స్, మెడ్‌ప్లస్, ముత్తూట్ ఫైనాన్స్, సర్వేట్రస్ట్, క్యామెల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలు పాల్గొన్నాయని ప్రిన్సిపాల్ అంజయ్య తెలిపారు. 100 పైగా నిరుద్యోగులు హాజరయ్యారని 50 శాతం మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఆయా కంపెనీ ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

లంబాడీ నాయకుల ముందస్తు అరెస్ట్

చారకొండ: లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని సీఎం ఇంటి ముట్టడికి వెళ్తున్న లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల నాయకుడు సరీరాం నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం లంబాడ జాతికి మంత్రి పదవి కేటాయించాలని కోరారు. అరెస్టు అయిన వారిలో నాయకులు రాజేష్ నాయక్, మల్లేష్ నాయక్, శ్రీరాం నాయక్, బలరాం నాయక్, గణేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



లీగల్ సర్వీసెస్ చిల్డ్రన్స్ పథకంపై అవగాహన

తాడూరు: లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఇంద్రకల్ ఉన్నత పాఠశాల ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ అధికార సంస్థ అధికారి శ్రీరామ్ అర్యాపాల్గొని మాట్లాడారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం న్యాయసేవ అధికార సంస్థ నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో బాలల హక్కుల గురించి వివరించారు. 6 నుంచి 14 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పిల్లలందరు తప్పక పాఠశాలకు వెళ్లి చదుకోవాలని అన్నారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్‌ఫ్రీ నంబర్‌కు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వలంటీర్లు బాలస్వామి, శ్యాంసుందర్, మల్లేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోతలు లేకుండా విద్యుత్ సరఫరా



కల్వకుర్తిరూరల్: వ్యవసాయ రంగానికి ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కల్వకుర్తి ఏఈ శ్రీను నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్నా సమస్యలేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు లోవోల్టేజ్ లేకుండా చూస్తున్నామని వివరించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్


లింగారెడ్డిపల్లిలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న నాయకులు

ఉప్పునుంతల: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి అన్నారు. బుధవారం బుధవారం మండల కేంద్రంలో యూపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు, బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. 14 రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా చివరగా మొదటి విజేతగా ఆల్ఫా కేప్స్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు రూ. 50 వేలు అందజేశారు. ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, తిర్పతయ్య, రంగారెడ్డి, వాసు తదితరులు, నిర్వాహకులు శేఖర్‌గౌడ్, జహంగీర్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

వెల్దండ: మండలంలోని లింగారెడ్డిపల్లిలో ఎల్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, అలీలు బహుమతులను అందజేశారు. మొదటి విజేతకు ఆట్రో షూటర్స్‌కు సీల్డ్‌తో పాటు రూ.20116, రెండో విజేతకు స్కైటీంకు సీల్డ్‌తో రూ. 10116 బహుమతులను అందజేశారు. నిజాముద్దీన్, బద్రియాదవ్, అఫ్రోజ్, లతీఫ్, శంషు, రసూల్, రషీద్, పవన్, జంగయ్య, సంతూ తదితరులు ఉన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లలో ఉగాది పండుగను పురస్కరించుకొని జూపల్లి బాలమ్మ, వెంట్రాావుల జ్ఞాపకార్థం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. మొత్తం 30 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. విజేతగా కొల్లాపూర్ పట్టణానికి చెందిన చౌని కింగ్స్ జట్టు రూ.30 వేలు నగదుతో పాటు కప్ అందుకున్నారు. రన్నర్‌గా కుడికిల్ల గ్రామ జట్టు నిలిచింది. రూ.20వేల నగదు, కప్ అందజేశారు. మైహోమ్ ప్రతినిదులు జగపతి, అన్వర్ పాషా, క్రీడాకారులు పాల్గొన్నారు.